RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 89 పేజీలు - 08 బుధవారం 25 ఫిబ్రవరి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

**అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి**

**పకడ్బందీగా పరీక్షల నిర్వహణ**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి24:** రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ,

మిగతా2లో...



## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

**ఆరోగ్య, బీమా పథకాలపై హర్షం**

**సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి24:** ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు

మిగతా2లో...

## జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

- ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి24:** జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గో÷-డలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని

మిగతా2లో...

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

**అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోడీ**

**మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్**



**తొలి అక్షరం/భోపాల్,ఫిబ్రవరి24:** భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారం

మిగతా2లో...

## మీ అరచాకాలను ఇక సహించేది లేదు

- మా నేతలను జైలులో పెడితే భయపడబోం
- నీకూ అదే గతి పట్టక తప్పదు రేవంత్
- బాల్క సుమన్‌ను జైలులో పరామర్శించిన కెటిఆర్



**తొలి అక్షరం/ఆదిలాబాద్,ఫిబ్రవరి24:** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో

మిగతా2లో...

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

● ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా ● తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్' ● 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు




**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి24:** తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తి స్థాయిలో భరోసా కల్పించేలా,

మిగతా2లో...

## మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

**డిజిపి ఎదుట లొంగిన ప్రధాన నేతలు**

**లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న**

**40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు**

**వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డిజిపి**

**కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి24:** తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన

మిగతా2లో...

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు**

**పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి24:** ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు.

## కేరళ..ఇక నుంచి కేరళం

- కేంద్ర కేబినేట్ తీర్మానం




**తొలి అక్షరం/కేరళ,ఫిబ్రవరి24:** కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర క్యాబినెట్ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇకపై రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలిచేలా సంబంధిత బిల్లుకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మలయాళీ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజా నిర్ణయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. తమ రాష్ట్రం పేరును మార్చాలనే ప్రతిపాదనలు మలయాళీ ప్రజల నుంచి ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. కేరళను మలయాళంలో 'కేరళం' అని పిలుస్తారని.. ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ 2023లో ప్రవేశపెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

మిగతా2లో...

# 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతు న్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్‌ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రంలో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్‌గాజడెట్‌లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే ఎమ్జంగ్÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖి.ఖీ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

# మీ అరచాకాలను ఇక సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీల లోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది.

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

(మొదటి పేజీ తరువాయి)

ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ - ప్యూర్ - రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు.

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984-89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010-16 మధ్య ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్ఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999-2000లో ఏటూరునాగారం-మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ (సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.

# శశికళ కొత్త పార్టీ ప్రారంభం.. పేరును త్వరలో ప్రకటిస్తానని వెల్లడి

**తొలి అక్షరం/చెన్నై,ఫిబ్రవరి24:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత సన్నిహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నేత శశికళ కీలక ప్రకటన చేశారు. తమిళనాట కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. జయలలిత జయంతి సందర్భంగా రామనాథపురంలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో కొత్త పార్టీ ప్రకటన చేశారు. కొత్త రాజకీయ చరిత్రను మనం చూడబోతున్నామని, కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ద్రవిడ ఉద్యమం స్ఫూర్తితో అన్నాదురై, పురట్చి తలైవర్ ఎంజీఆర్, పురట్చి తలైవి అమ్మ అడుగుజాడల్లో పార్టీని ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. పేదలు, బడుగు వర్గాలు, సామాన్య ప్రజానీకం కోసం పార్టీ పాటుపడుతుందని, శత్రువులు, ద్రోహులను ఏరివేస్తామని శశికళ తెలిపారు. పార్టీ జెండాను ఈ సందర్భంగా శశికళ ఆవిష్కరించారు. నలుపు, తెలుపు, ఎరుపు రంగులు కలిగి, అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత చిత్తరువులతో ఈ జెండా రూపొందింది. పార్టీ పేరును త్వరలోనే ప్రకటిస్తామని శశికళ తెలిపారు. 2016లో జయలలిత మరణాంతరం జరిగిన సంఘటనలను శశికళ గుర్తుచేసుకుంటూ, అప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా తనను ముఖ్యమంత్రి కావాలని కోరారని చెప్పారు. 'చిన్నమ్మా... మీరు తప్పనిసరిగా ముఖ్యమంత్రి కావాలి అని వాళ్లంతా నాతో అన్నారు' అని తెలిపారు. అయితే ఆ సమయంలో తాను వ్యక్తిగత పనులు ఉండటంతో అందుకు నిరాకరించానని, ఓ పన్నీరు సెల్వం ముఖ్యమంత్రిగా కొనసాగారని తెలిపారు. ఆ తదుపరి క్రమంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శశికళను అన్నాడీఎంకే పార్టీ నుంచి బహిష్కరించారు. కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది ప్రథమార్ధంలో జరగాల్సి ఉన్నాయి.

# హైదరాబాద్‌లో నకిలీ టీ పౌడర్ అమ్మకాలు

● తయారీదారును పట్టుకున్న పోలీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి24:** హైదరాబాద్‌లో కల్తీ టీ పౌడర్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. టాస్క్‌ఫోర్స్, వెస్ట్ జోన్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి నిందితుడైన ఫతేనగర్ నివాసి జగన్నాథ్ బిష్ణోయ్‌ను అరెస్ట్ చేశారు. కోకోపీట్, బెల్లం నీరు, సింథటిక్ ఫుడ్ కలర్స్‌తో కల్తీ టీ పొడిని జగన్నాథ్ తయారు చేస్తున్నాడు. ఒక కిలో టీ పౌడర్ తయారీ కోసం 50 గ్రా. కోకోపీట్ మిశ్రమం ఉపయోగిస్తున్నాడు. అలాగే సన్‌సెట్ ఎల్లో, టార్ట్రాజిన్ రంగులను వినియోగిస్తున్నాడు. దాడులకు పాల్పడిన పోలీసులు నిందితుడి వద్ద నుంచి 120 కిలోల కలర్ మిక్స్‌డ్ టీ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు . అలాగే 30 కిలోల నేచురల్ టీ పౌడర్, 138 కిలోల కోకోపీట్ మిక్స్, 800 గ్రా. సన్‌సెట్ కలర్, 700 గ్రా. టార్ట్రాజిన్ స్వాధీనం చేసుకున్నారు. జగన్నాథ్ ఈ కల్తీ టీ పౌడర్‌ను స్థానిక టీ స్టాల్స్, డీలర్లకు అధిక ధరకు సరఫరా చేస్తున్నాడు.

# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

(మొదటి పేజీ తరువాయి)

నాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళె గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్దాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

# కేరళ..ఇక నుంచి కేరళం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. అయితే.. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కొన్ని మార్పుల అనంతరం కేరళ అసెంబ్లీ మరోసారి ఆ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత ఇది ఇన్నాళ్లూ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగా.. ఎట్టకేలకు మంగళవారం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఢిల్లీలో ఇటీవల ప్రారంభమైన నూతన 'సేవా తీర్థం' భవనంలో జరిగిన మొదటి క్యాబినెట్ సమావేశం ఇది. మొదటి తీర్మానాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సమీక్షించిన అనంతరం.. కొన్ని సాంకేతిక మార్పులతో కేరళ అసెంబ్లీ రెండోసారి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్.. రాజ్యాంగంలోని మూడో అధికరణ ప్రకారం.. ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చిన అన్ని భాషలలో 'కేరళం'గా సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్న సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. మలయాళంలో రాష్టాన్ని 'కేరళం' అని పిలుస్తారని, జాతీయ స్వాతంత్ర్య పోరాట సమయం నుంచి మలయాళం మాట్లాడే వర్గాల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా ఉద్భవించిందని అన్నారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

(మొదటి పేజీ తరువాయి)

కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# జిహెచ్‌ఎంసిలోనూ పాగా వేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

● బస్ టిక్కెట్ పొందే సౌకర్యం ● ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్




**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి24:** టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ , తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది.మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది.అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. టిజీఎస్ ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్ , వెంకన్న, ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప , సిటీఎం శ్రీదేవి సిఈ(ఐటి) శ్ శ్రీదేవి, హైదరాబాద్ , రంగారెడ్డి ఆర్ఎం లు సుధాపరిమళ , శ్రీలత పలువురు అధికారులు పాల్గొన్నారు

# సేవా తరుణికి అవార్డుల పంట



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 24:** లయన్స్ సేవా తరుణి చేపడుతున్న సేవా కార్యక్రమాలకు గాను పలు అవార్డులు దక్కాయి.సోమవారం రాత్రి బృందావన్ ఎస్టేట్ లో నిర్వహించిన లయన్స్ రీజియన్ చైర్మన్ దామెర సరేష్ ఆధ్వర్యంలో రీజియన్ మీట్ జరగగా దానిలో సేవా తరుణి ప్రతినిధులకు అవార్డులు అందజేశారు. వీరభద్ర రీజియన్ మీట్ లో మొత్తం 10 క్లబ్ లు పోటీ పడగా 25 అవార్డులు సేవా తరుణికి దక్కాయి. తొర్రూరు లయన్స్ సేవా తరుణి ప్రెసిడెంట్ టి. శ్రీదేవి రెడ్డికి ఫస్ట్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు దక్కింది. దాంతోపాటు ఫస్ట్ బెస్ట్ స్క్రాప్ బుక్ అవార్డ్, ఫస్ట్ బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు లు వరించాయి. లయన్ డాక్టర్ ఎస్ నాగవాణికి ఎక్స్టెన్షన్ చైర్ పర్సన్ అవార్డు, మంజులకు బెస్ట్ ట్రెజరర్ అవార్డు, డాక్టర్ వి శారదకు మెంటల్ హెల్త్ వెల్ బీయింగ్ అవార్డ్, పద్మావతి, ఉమారెడ్డి, డాక్టర్ మిరాజ్ లకు పురస్కారాలు దక్కాయి.ఈ సందర్భంగా సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ... సేవా కార్యక్రమాల నిర్వహణలో మహిళలు ఎవరికి తీసిపోని విధంగా విజయవంతంగా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ అవార్డులు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని, రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# నెక్కొండ మాజీ ఎంపీటీసీ ఈదునూరి కరిష్మను పరామర్శించిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 24:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ నెక్కొండ మాజీ ఎంపీటీసీ ఈదునూరి కరిష్మ లను పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగ ఇంటికి వెళ్లి పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారితోపాటు పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్ ,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లవుడియా తిరుమల్,మాదటి శ్రీనివాస్,నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్,మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,చల్లా పాపి రెడ్డి,చల్లా రగొత్తం రెడ్డి, చల్లా కిషన్ రెడ్డి,గరికపాటి క్రిష్ణ రావు వార్డ్ సభ్యులు రావుల మధుకర్ రెడ్డి ఎండి అమీర్ ,యాట వినిత్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టం విషయంలో పొరపాటు పడొద్దు కొద్ది రోజుల్లోనే దొంగను పట్టుకున్న చెన్నరావుపేట సబ్ ఇన్స్పెక్టర్,జి రాజేష్ రెడ్డి




**తొలి అక్షరం/చెన్నారావుపేట ఫిబ్రవరి 24:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన గుగులోతు సుజాత వైఫ్ ఆఫ్ చంద్రశేఖర్, వయస్సు 38 సంవత్సరాలు, కులము: ఎస్టి లంబాడ, వృత్తి అంగన్వాడి టీచర్ ఆర్వో కందిగడ్డ తండ. దొంగతనం చేసిన వ్యక్తి బానోతు ఈరు సన్నాఫ్ కిషన్, వయస్సు; 21 సంవత్సరాలు, కులము ఎస్టి లంబాడ, వృత్తి: కూలీ, ఆర్వో చిర్రకుంట తండా హెచ్/ ఓ రాములు తండ గ్రామము గూడూరు మండలము, మహబుబబాద్ జిల్లానేరస్తుడు తేది: 12.02.2026 రోజున తన మోటార్ సైకిల్ పై తన బాబాయి బానోతు శ్రీనివాస్ ను నెక్కొండ రైల్వే స్టేషన్ నందు దింపి తిరిగి చిర్రకుంట తండ వెళ్తుండగా నెక్కొండ బిడ్జి, గూడూరు క్రాస్ రోడ్ వద్ద ఒంటరిగా ఒక మహిళా కనిపించగా అట్టి మహిళ దగ్గర పుస్తేలత్రాడు దొంగతనము చేయాలనీ నిర్ణయించుకొని ఆమెను ఎటు వెళ్ళాలని అడిగి తన బండి పై లిఫ్ట్ ఎక్కించుకొని కందిగడ్డ తండలోని దుర్గమ్మ గుడివద్ద దింపి, తరువాత ఆమె వెనకాలే వెళ్లి ఆమె మెడలోని అందాజా 4 తులాల బంగారు పుస్తెల త్రాడును దొంగతనము చేసినాడు. ఈరోజు 24.02.2026 రోజున చెన్నారావుపేట సబ్ ఇన్స్పెక్టర్ జి. రాజేష్ రెడ్డి, మరియు సిసిఎస్ పోలీస్ వారు నమ్మదగిన సమాచారము పై తిమ్మరానిపహాడ్ క్రాస్ రోడ్ వద్ద వాహనముల తనికి చేస్తూ నిందుతున్ని పట్టుకొని అతని వద్ద అందాజా 4 తులాల బంగారు పుస్తెల త్రాడును, ఒక సెల్ ఫోన్, ఒక మోటార్ సైకిల్ ను స్వాదినపరుచుకొని రిమాండ్ కి తరలించినారు.

# లబ్ధిదారులకు నాణ్యమైన సేవలందించాలి: తొర్రూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 24:** అంగన్వాడీ కేంద్రాలలో ప్రజా ప్రతినిధుల సహకారంతో లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలని తొర్రూరు ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెద్దవంగర, నెల్లికుదురు,తొర్రూరు మండలాల అంగన్వాడి టీచర్స్ తో ప్రాజెక్ట్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కమలాదేవి తో కలిసి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులతో సమన్వయంగా ఉండి విధులు నిర్వహించాలని,తల్లి బిడ్డల సంక్షేమం ద్వారా అందించే సేవలను ప్రజా ప్రతినిధుల సహకారంతో అందమైన సేవలు అందించాలని కోరారు. గ్రామస్థాయి సమావేశాలకు అంగన్వాడి టీచర్లు హాజరుకావాలని కోరారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులు ప్రమాదం గురయ్యే తల్లులు మరియు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆడపిల్లలను పెంచలేని, పోషించలేని స్థితిలో ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తే శిశు గృహంలో చేర్పించి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తారని అన్నారు.బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. అబార్షన్ చేయించుకోవడం చట్టరీత్య నేరమన్నారు. అలాంటి సంఘటనలు జరగకుండా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీడిపిఓ విజయ లక్ష్మి, మెడికల్ అధికారి మానస, న్యాయవాది ఘనపురం రామకృష్ణ,సూపర్వైజర్లు మల్లేశ్వరి, శ్రీదేవి, ఉషారాణి, శోభా, సునీత, నాగమణి, సరిత, విజయ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల కుప్పగా మారిన గ్రామ పంచాయతీలు

**● నిధులు కేటాయించకుండా అభివృద్ధి ఎలా సాధ్యం? ● నూతన పాలకవర్గాలకు నిధులు కేటాయించాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్**

**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 24:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు కనీసం నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తే గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ విమర్శించారు.వెల్లంకి గ్రామంలో రఘురామ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల నుండి గ్రామపంచాయతీలకు పైసా విదల్చకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కొంటుబడి పోయిందని అన్నారు.ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించి చేతులు దులుపుకుంటే ఎలా అని ఎద్దేవా చేశారు.కనీసం గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో గ్రామపంచాయతీలు కాలమెల్ల తీస్తున్నాయని నూతనంగా ఎన్నికైన సర్పంచులు లక్షల రూపాయలు తమ చేతుల్లో నుండి ఖర్చు పెడుతూ అప్పుల పాలవుతున్నారని వాపోయారు. గ్రామ సీమలే దేశానికి పట్టుకొమ్మలు అన్న విషయాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ విస్మరిస్తున్నాయని అన్నారు.15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయటంలో కేంద్రంలో ఉన్న బీజేపీ నిర్లక్ష్యం సరికాదాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే బడ్జెట్ లో గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని అన్నారు.ఇప్పటికే పారిశుధ్యం పడకేసి ప్రజా ఆరోగ్యం నిర్వీర్యం అవుతుందని ఎన్నికలు నిర్వహించి అభివృద్ధికి నిధులు కేటాయించకుండా కాలయాపన చేయటం సరికాదని అన్నారు.గ్రామ పంచాయతి కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంతో ఇల్లు గడవని పరిస్థితి నెలకొన్నదని, గత 5 సంవత్సరాలుగా నూతన పింఛన్ ఇవ్వకపోవడంతో గ్రామాల్లో అనేక మంది వృద్ధులు,వికలాంగులు,వితంతువులు గ్రామ పంచాయతి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.నెలల తరబడి కనీసం కరెంట్ బిల్లులు కట్టలేని దీన స్థితిలో గ్రామ పంచాయతీలు ఉన్నాయని అన్నారు. వెంటనే గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలోరైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య,వనం ఉపేందర్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, జంపాల అండాలు, కందుల హనుమంతు, కల్లూరి నగేష్,మండల కమిటి సభ్యులు ఆవనగంటి నగేష్, గన్నెబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్,గొరిగే సోములు, వేముల సైదులు,బావండ్లపల్లి బాలరాజు, నీల ఐలయ్య, బోడిగే రజిత, ఎండీ రషీద్, తొలుపునూరి శ్రీనివాస్, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహా, మేడబోయిన శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, పులి బిక్షం, మునికుంట్ల లెనిన్, తాళ్లపల్లి జితేందర్, పావిరాల మత్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ పున్నం రవీందర్ రెడ్డిని కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్





**తొలి అక్షరం/నర్సంపేట ఫిబ్రవరి 24:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పరిధిలో 24 ఫిబ్రవరి 2026 న నర్సంపేట ఏసీపీ పున్నం రవీందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా నర్సంపేట ఏసీపీ తో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ , చెన్నారావుపేట మండల అధ్యక్షులు మంద నరేష్ , ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ , ఉపాధ్యక్షురాలు అల్వాల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# మొదలవుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశీస్సులు

**● నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 24:**వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం మరియు నెక్కొండ మండల కేంద్రంలో వ్యాప్తంగా మొదలవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే నర్సంపేట నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు, ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులు అందరికీ విజయీభవ


**- 26వ వార్డు కౌన్సిలర్ ఎస్పీ శివ**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 24:** రేపటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే షాద్ నగర్ నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులు అందరికీ విజయీభవ అంటూ 26వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్పీ శివ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని, కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పరుచుకోవాలని, కన్నవారికి మంచి పేరు తెచ్చి కలలు సాకారం చేసుకోవాలని మంచి ఉత్తీర్ణతతో పై చదువులకు ముందడుగు వేయాలని కోరారు.

# విజయీభవ

**- ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాకాంక్షలు: ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 24:** నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.విద్యార్థులు ఈ దశ వరకు చేరుకోవడం మీ కృషి,పట్టుదల ఫలితం,పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనండి,ప్రశ్నపత్రాన్ని శాంతంగా చదివి,సమయాన్ని సక్రమంగా వినియోగించండి.మీకు తెలిసిన విషయాలను ఆత్మవిశ్వాసంతో రాయండి.ఒత్తిడికి లోనుకాకుండా,సానుకూల దృక్పథంతో ముందుకు సాగండి.మీ కృషికి తగిన ఫలితాలు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.మీ భవిష్యత్తు విజయాలతో నిండిపోవాలని ఆశిస్తూ ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీ అభినందనలు మరియు శుభాకాంక్షలు అని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెలియజేశారు.

# అభాగ్యులకు అండగా సర్పంచ్ మాజీ సర్పంచ్

**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 24:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో లిఆవనగంటి సిరివెన్నెలలి12 దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడడం జరుగుతుంది.ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు 10,000 రూపాయల చొప్పున మొత్తం 20000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇడం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షుడు ఈడెం శ్రీనివాస్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం, మాజీ సర్పంచ్ మడూరి వెంకటేశ్వరరావు , అవనిగంటి మల్లేష్ ఆవన గంటి స్వామి ఆవనగంటి లింగస్వామి గంజి రంగయ్య ఎడ్ల కృష్ణారెడ్డి పోచబోయిన మల్లేష్ తాటిపాముల రాజశేఖర్ ఆవనగంటి వెంకటేశం అంకం పాండు గూడెల్లి దామోదర్ సిరివెన్నెల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా పరిధిలోని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో గంగదేవిపల్లిలో వివిధ గ్రామాల సర్పంచులు

### - చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కున్సోత్ మంగమ్మ- శ్రీనివాస్.



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 24:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి వరంగల్ జిల్లా పరిధిలోని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో గంగదేవిపల్లి లో వివిధ గ్రామాల సర్పంచ్లతోపాటు చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ – శ్రీను లు పంచాయతీ రాజ్ రూరల్ డెవలమెంట్ గంగాదేవి పల్లి, హసన్పర్తి రోడ్ రోడ్డు వరంగల్ లో చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ – శ్రీను మరియు వివిధ గ్రామపంచాయతీ సర్పంచ్లు గ్రామాల అభివృద్ధి సంబంధించిన మీటింగు కు హాజరు కావడం జరిగింది.

# దోమల మల్లన్న సేవలు మరువలేనివి

- దోమల మల్లన్న మృతి చాలా బాధాకరం
- గడ్డం అచ్చాలు మాదిగ తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 24:** దోమల మల్లేష్ మాదిగ ఒక గొప్ప చరిత్ర కలిగిన వ్యక్తి అని హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వ్యక్తి అని విద్యార్థుల కోసం ఆయన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ స్థాపించి ఎన్నో ఉద్యమాలు చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన నేడు మన ముందు భౌతికంగా లేకపోయినా ఆయన యొక్క సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించిన గడ్డం అచ్చాలు మాదిగ తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

# షాద్‌నగర్‌లో గంజాయి దందా బట్టబయలు

వాహనాల తనిఖీలో పట్టుబడ్డ కిలో గంజాయి

ప్రధాన నిందితుడు సంతు పరారీడ గాలింపు చర్యలు ముమ్మరం

వివరాలను వెల్లడించిన పట్టణ సీఐ విజయ్ కుమార్




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 24:** షాద్‌నగర్ పట్టణంలో అక్రమ గంజాయి వ్యాపారంపై పోలీసులు దాడులు ముమ్మరం చేశారు. మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీలో భాగంగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని సుమారు ఒక కిలో నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ సీఐ కె. విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారండ ఎస్సై శ్రీక ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ తెలం చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి సుమారు 1 కిలో గంజాయి లభించింది.పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివం యాదవ్ (30), బీహార్‌కు చెందిన రజన్ కుమార్ చౌదరి (35) లను అరెస్ట్ చేసి, రెండు మొబైల్ ఫోన్లు, రూ.900 నగదు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఫరూఖ్‌నగర్‌లో నివసిస్తున్న సంతు అనే వ్యక్తి వద్ద నుంచి కిలోల చొప్పున గంజాయి కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు.ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించగా, ప్రధాన నిందితుడు సంతు పరారీలో ఉన్నాడని పోలీసులు వెల్లడించారు. అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారం గురించి సమాచారం ఉన్నవారు వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం.. సర్వం సిద్ధం




**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 24:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏన్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు తెలంగాణ గురుకుల పాఠశాలలలో ఇంటర్ పరీక్షల కొరకు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మీట కోటి సింహాచలం తెలిపారు.ఉదయం 9 గంటల నుండి ప్రథమ సంవత్సర విద్యార్థులకు ద్వితీయ భాష (సెకండ్ లాంగ్వేజ్ ) పరీక్షతో ఈ సందడి మొదలు కానుంది.ఉదయం 8:30 గంటలకే విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించే ప్రసక్తే లేదని బోర్డు స్పష్టం చేసినప్పటికీ, ప్రభుత్వం ఈ ఏడాది 5 నిమిషాల గ్రేస్ పీరియడ్‌ను వెసులుబాటు కల్పించింది.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. సమీపంలోని జిరాక్స్ సెంటర్లను పరీక్షా సమయంలో మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు వైద్య సౌకర్యాలను అందుబాటులో ఉంచారు.పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు. విద్యార్థులు తమ హాల్ టికెట్లతో పాటు అవసరమైన స్టేషనరీని మాత్రమే తెచ్చుకోవాలని ఏన్కూర్ మండల విద్యాశాఖ అధికారులు సూచించారు. మండలంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రభుత్వ జూనియర్ కళాశాలకేంద్రంలో మొత్తం 254 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతుండగా 150 మంది జనరల్ విద్యార్థులు, 14 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరవుతుశీడగా, చీఫ్ సూపర్డెంట్ గా గోడపాటి కృష్ణ ప్రసాద్ డిపార్ట్మెంట్ ఆఫీసర్గా కోట కిరణ్ తో పాటు 12 మంది ఇన్విజిలేటర్ వివరిస్తున్నట్లు, గురుకులబాలుర కళాశాల కేంద్రంలో 211 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు, ఈ కేంద్రంలో సిఎస్ గా మేము రాజు డివో గా కే ఎస్ శ్రీనివాసరావు లు వ్యవహరిస్తుండగా11 మంది ఇన్విజిలేటర్లు గా ఈ పరీక్షలకు వ్యవహరిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు అధికారులు విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ మూడు తండా సర్పంచ్ బాలు నాయక్

- ఎమ్మెల్యే దొంతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మూడు తండా సర్పంచ్ బాలు నాయక్,నెక్కొండ మండలం మూడు తండా గ్రామ సర్పంచ్ బోడ బాలు నాయక్, ఉప సర్పంచ్ కేలోత్ మమత నరేష్ . వార్డ్ మెంబర్లు బోడ మంగమ్మ రవి బోడ వీరన్న బోడ పవన్,మూడు రమేష్ 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కట్టి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఇస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్ ,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లవుడియా తిరుమల్,మాదటి శ్రీనివాస్,నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సింగం శ్రావణి–ప్రశాంత్,మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్ కొనిజేటి బిక్షపతి,మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎండి అన్వర్, చల్లా పాపిరెడ్డి,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామవరపు శిరీష రాము బంజరపల్లి వ్యాఖ్యా నాయక్ తండా సర్పంచులు రమేష్ నాయక్, భూక్య బాజు మెట్టు నాయక్,,చల్లా రగొత్తం రెడ్డి,చల్లా కిషన్ రెడ్డి, గరికపాటి క్రిష్ణ రావు,విజయ్ వార్డ్ సభ్యులు రావుల మధుకర్ రెడ్డి, ఎండి అమీర్, యాట వినిత్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ యూత్ అధ్వర్యంలో ఏఈ కార్యాలయంలో వినతి పత్రం




**తొలి అక్షరం/రామన్నపేట, ఫిబ్రవరి 24:** దాతల సహకారంతో నిర్మించిన కళా వేదిక తొలగింపు వారి మనోభావాలను దెబ్బ తీసే ప్రయత్నం జరుగుతుందని నిర్నేముల హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు. గ్రామంలో హమమాన్ యూత్ అసోసియేషన్ గత 12 ఏళ్లుగా ఈ సంస్థ వివిధ సామాజిక మరియు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందనీ, గ్రామంలోని పాత పాఠశాల ప్రాంగణంలో మేము గ్రామస్తుల సహకారంతో గ్రామంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక చైతన్యం కోసం, ముఖ్యంగా దేవి నవరాత్రుల వంటి పండుగల నిర్వహణకు పరిమాణంలో ఒక వేదికను నిర్మించినట్లు, ఇది ఏ ఒక్క వ్యక్తి స్వంతం కాదు, గ్రామస్తులందరి ఉమ్మడి ఆస్తి అని, ఈ వేదిక నిర్మాణం కోసం గ్రామస్తులు, భక్తులు మరియు దాతలు తమ కష్టార్జితాన్ని వెచ్చించారాన్నారు. ప్రభుత్వ ధనంపై భారం పడకుండా, సామాజిక బాధ్యతతో దీనిని నిర్మించడం జరిగిందన్నారు. ఈ వేదిక ప్రభుత్వానికి ఒక అదనపు సౌకర్యం వంటిదనీ, దీనివల్ల ప్రభుత్వ అవగా హన సదస్సులు, ఆరోగ్య శిబిరాలు గ్రామ సభలు నిర్వహించుకోవడానికి ఎంతో సులభమవు తుంది, తద్వారా ఇది భవిష్యత్తులో ఒక శాశ్వత ప్రజా వనరుగా ఉపయోగ పడుతుందన్నారు. ఇన్ని రకాలుగా ఉపయోగం కోసం నిర్మించిన వేదికను ప్రస్తుతం ప్రతిపాదించిన శ్రీ శక్తి భవన నిర్మాణానికి అవసరమైన ఖాళీ స్థలం ఇక్కడే అనే ఉద్దేశ్యంతో అక్కడ భవనాన్ని నిర్మించడానికి తగినంత వెసులుబాటు ఉన్నదని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. అన్ని కోణాల ఆలోచన చేసి రాజకీయ ఉద్దేశ్యాలు పక్కన పెట్టి సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో తిరిగి సర్వే చేయించి, పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో భవన నిర్మాణాన్ని చేపట్టాలని యూత్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

# అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలి

- సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 24:** వైరా నియోజకవర్గం వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం మరియు ఈదురు గాలుల కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. ముఖ్యంగా మొక్కజొన్న పంట నేలకూలి పూర్తిగా దెబ్బతిన్నదని, కల్లాలలో ఎండబెట్టిన మిర్చి తడిసిపోవడంతో రైతులకు భారీ నష్టం సంభవించిందని ఆయన పేర్కొన్నారు. అదనంగా పత్తి, వరి తదితర పంటలు కూడా ప్రభావితమయ్యాయని తెలిపారు.రైతులు అప్పులపాలై ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ అకాల వర్షం మరింత కష్టాల్లోకి నెట్టిందన్నారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో పంట నష్టం అంచనా వేయించి, ప్రతి ఎకరాకు సరిపడ నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.అలాగే, పంట బీమా కింద నమోదు చేసిన ప్రతి రైతుకు తక్షణమే బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ రుణాలపై వడ్డీ మాఫీ చేయాలని, కొత్త రుణాలు వడ్డీ రహితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవలి



**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 24:**సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం మరియు ఈదురు గాలుల కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూసారని గిరిజన సంఘం జిల్లా నాయకులు భానోత్ మధు తెలిపారు. ముఖ్యంగా మొక్కజొన్న పంట నేలకూలి పూర్తిగా దెబ్బతిన్నదని, కల్లాలలో ఎండబెట్టిన మిర్చి తడిసిపోవడంతో రైతులకు భారీ నష్టం సంభవించిందని ఆయన పేర్కొన్నారు. అదనంగా పత్తి, వరి తదితర పంటలు కూడా ప్రభావితమయ్యాయని తెలిపారు.రైతులు అప్పులపాలై ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ అకాల వర్షం మరింత కష్టాల్లోకి నెట్టిందన్నారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో పంట నష్టం అంచనా వేయించి, ప్రతి ఎకరాకు సరిపడ నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే, పంట బీమా కింద నమోదు చేసిన ప్రతి రైతులకు తక్షణమే బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ రుణాలపై వడ్డీ మాఫీ చేయాలని, కొత్త రుణాలు వడ్డీ రహితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత , ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని భానోత్ మధు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# అహంకార వర్ణాల దురాగతానికి నిదర్శనం నాగర్ కర్నూల్ వదంతం



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 24:** ఈ సమాజంలో అందరూ తల్లి కడుపులో నుంచి పుట్టిన వారే అయితే కొన్ని వర్ణాల వారు మా పేర్ల చివర ఈకలు ఉన్నాయి తోకలు ఉన్నాయి అంటూ మా దగ్గర కోట్ల డబ్బులు ఉన్నాయి మాకు ఎకరాల భూమి ఉంది అనుకుంటూ ఇదే సమాజంలో కొన్ని వర్ణాల మీద అహంకారం జులుం పెత్తనం సాగించి మాది ఎక్కువ కులం మేము అందరికన్నా తోపు అనుకుంటూ విచక్షంగా తోటి మానవులనే స్పృహ లేకుండా అహంకారపు మాటలతో దూషిస్తూ అవమానిస్తూ దాడులు చేస్తూన్నారు. ఇంకా నేటికీ పెత్తందారి పోకడ పోతున్నారు ఇది ఇలాగే కొనసాగితే మీ వీపులు పగులుతాయి తోకలు తెగుతాయి. మేము అగ్రవర్ణాల వారమనిఅహంకారంతో విర్రవీగుతున్నారు మీరు అగ్రవర్ణాల వారు కాదుఅహంకార.అజ్ఞానవర్ణాలు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యం నాగర్కర్నూల్ వదంతం. సమాజంలో అందరికీ అవగాహన పెరిగింది ఇవాళ ఒక రజక బిడ్డ రెండు నెలల పసికందును చంపడానికి కారణమైయ్యారు విప్లవం ఇప్పుడే మళ్ళీ మొదలవుతుంది ఇంటికో చాకలి ఐలమ్మ తయారవుతుంది కాబట్టి మనిషిని మనిషిగా గౌరవించుకునే సంప్రదాయం రావాలి తోటి వారిని అభిమానించే అలవాటు రావాలి ఇప్పటినుంచి అయినా మీ బలుపును అహంకారం తగ్గించుకొని నిదానంగా మెలగండి తస్మాత్ జాగ్రత్త ఇట్లు కొండూరు శంకర్, ఎంపి

# రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రామకృష్ణ సేవాసమితిలో (ఓ హెచ్ ఎం ఏ),&(ఐ ఐ హెచ్ పి)ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి తెలిపారు.ఓరుగల్లు హోమోపతిక్ మెడికల్ అసోసియేషన్ (ఓ హెచ్ ఎం ఏ),ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ (ఐ ఐ హెచ్ పి)ఆధ్వర్యంలోహనుమకొండ కె ఎల్ ఎన్ రెడ్డి కాలనీ శ్రీ రామకృష్ణ సేవాసమితి ప్రాంగణంలో ఉదయం 8:30 గంటల నుండి 11.00 గంటల వరకు " ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.నీ వైద్య శిబిరంలో పిల్లలు పెద్దలు రకరకాల వ్యాధులకు సంబంధించి ఉచిత చికిత్సలు పొందారు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ తగిన సూచనలు సలహాలతో మందులు అందజేశార. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావుశెట్టి శ్రీధర్,డాక్టర్ సాయి కృష్ణ,కే ఎల్ ఎన్ రెడ్డి కాలనీ శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి తో పాటు లక్ష్మీరావు,వీణ పాల్గొని తమ సేవలను అందించారు.

# ట్రాఫిక్ అవేర్నెస్‌లో భాగంగా హెల్మెట్ ధరించండి క్షేమంగా మీ గమ్య స్థానాలకు చేరండి

**• నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ రెడ్డి**





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 24:** వరంగల్ జిల్లా నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ సార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనదారుల కు అవర్నెస్ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా హాజరైన నర్సంపేట నియోజకవర్గం శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కిఅశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ బిసి నాయకులు రాచకొండ రఘు, నెక్కొండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి సాయి కృష్ణ, వార్డ్ నెంబర్ శ్రావణి- వినీత్ లు పాల్గొన్నారు. హెల్మెట్ వాడండి సురక్షితంగా గమ్యం చేరండి.

# మహాశివరాత్రి ఉత్సవాలలో చివరి రోజు వేడుకగా రథోత్సవం



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ మెట్టుగుట్ట పై గల శ్రీ మెట్టు రామలింగేశ్వరస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు సాయంత్రం రథాంగ పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తులను రథంలో మడికొండలో తమిళనాడు,కేరళ వాయిద్యం, కాళికామాత, మహిళా కోలాటం, వివిధ కళాబృందాలచే అత్యంత వైభవంగా రథోత్సవం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. సత్యనారాయణ,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ పైడిపాల రఘుచందర్ లు ప్రారంభించగా ఆలయ అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ,విష్ణు వర్ధనాచార్యులు,సత్యనారాయణ శర్మ,ఉత్సవ కమిటీ సభ్యులు బైరి రాజు,రోడ్డ దయాకర్,దండిగం శ్రీనివాస్,వస్కుల ఉమ,మాడిశెట్టి జ్ఞానేశ్వరి,బోగి కేదారి,ఆలయ సిబ్బంది నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్లు రాజకుమార్,రాంమోహన్,రాజబాబు,పోలీస్ సిబ్బందిచే బందోబస్తు ఏర్పాటు చేశారని కార్యనిర్వహణాధికారి ఎస్. సత్యనారాయణ తెలిపారు.

# కాజీపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్లు పంపిణీ

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** 31 డివిజన్ న్యూ శాయంపేట సర్కిల్ లో కాజీపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్లు పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ సభ్యులనుయువతను కోల్పోతున్నాం హెల్మెట్ ధరించడం వలన ప్రమాదం నివారించవచ్చు. ఈకార్యక్రమం లో పాల్గొన్న ట్రాఫిక్ అదనపు డిసిపి రాయల ప్రభాకర్ రావు మాట్లాడుతూ...వాహనదారులకు హెల్మెట్ పంపిణీ చేస్తూ మీరు పెట్టుకునే హెల్మెట్ బరువు కాదు బాధ్యత అని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి బరువు కాదు అది బాధ్యత అని గుర్తు చేసుకోవాలి మనం చేసే చిన్న పొరపాటు వల్ల రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు మృత్యువాత పడితే కుటుంబ రోడ్డును పడుతుందని గ్రహించాలి అన్నారు. వాహనదారులు రోడ్డుపై వచ్చే ప్రతి ఒక్కరూ ఎలిమెంట్ ధరించి మీ కుటుంబాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు,ట్రాఫిక్ అడిషనల్ డిసిపి రాయల ప్రభాకర్,వరంగల్ ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ,ఖాజీపేట ట్రాఫిక్ సి ఐ వెంకన్న,ఖాజీపేట ట్రాఫిక్ ఎస్ ఐ లు శ్రావణ్ కుమార్,సంపత్, ప్రిన్సిపాల్ కమలాకర్ వైస్ ప్రిన్సిపల్,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తరహాలో బీసీ అట్రాసిటీ చట్టం తేవాలి

**• రజక కుటుంబంపై రెడ్లు దాడి చేసి రెండు నెలల పసికందును చంపడం అమానుషం.. • తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో కోవత్తుల ర్యాలీ**





**తొలి అక్షరం/భూపాలపల్లి ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో బీసీ రజక కుటుంబంపై జరిగిన అమానుష దాడిలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మాయని మచ్చగా మిగిలిపోతుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దారుణ ఘటనకు నిరసనగా నేడు రాష్ట్రవ్యాప్తంగా కోవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించి,బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీలపై వరుసగా జరుగుతున్న దాడులను ప్రభుత్వం ఎందుకు అరికట్టలేకపోతోంది? బలహీన వర్గాల ప్రాణాలు ఇంత నిర్లక్ష్యమా? రెండు నెలల పసికందు ప్రాణం తీసిన దోషులు ఇంకా స్వేచ్ఛగా తిరుగుతుంటే చట్ట వ్యవస్థ ఏమి చేస్తోంది? కుల అహంకారంతో జరిగే హత్యలు ఆగకపోతే ప్రభుత్వ బాధ్యత ఎక్కడుంది అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇకపై బీసీలపై దాడులు,హత్యలు,అవమానాలు కొనసాగితే తెలంగాణ రాజ్యాధికార పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. బీసీలకు ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్టే ప్రత్యేక రక్షణ చట్టం అవసరమని,వెంటనే బీసీ అట్రాసిటీ చట్టం తీసుకురావాలని ఈ సందర్భంగా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బీసీలపై దాడి అంటే అది సమాజంపై దాడిగా పరిగణించి కఠిన శిక్షలు విధించేలా చట్టం చేయాలని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించి,ఆ కుటుంబ సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,నిందితులను వెంటనే అరెస్ట్ చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని,అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని ప్రభుత్వానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్,జిలకర శ్రీను,మామిడి శ్రీకాంత్,కౌటం సురేందర్,మోటపోతుల సమ్మయ్య,గంధం సిద్దు,దుస్స శ్రీకాంత్,ప్రభాత్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాతి రత్నమా... నీకు లేదు మరణం

**• "జోహార్లు సద్దాం దోమల మల్లేష్ మాదిగకి "**





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 24:** హైదరాబాద్ నగర నడి బొడ్డున సంక్షేమ హాస్టళ్ళ సమస్య లపై ఉక్కు పాదం మోపి పేద విద్యార్థుల సమస్య లపై ఎం ఎస్ ఎఫ్ అనే సంఘాని బుజస్కందాల మీద వేసుకొని మాదిగ దండోరా ఉద్యమాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బలోపేతం చేసి, హైదరాబాద్ జిల్లా ఎం ఎస్ ఎఫ్. మొట్ట మొదటి అధ్యక్షులు కాచిగూడ హాస్టల్ నుండి సద్దాం దోమల మల్లేష్ మాదిగ అన్న నియమితులైన్నారు. అన్న జీవితం ఓ... చరిత్ర ఎంతో మంది హాస్టల్ విద్యార్థులను విద్యార్థి నాయకులుగా తయారు చేసిన ఏ స్వార్థం లేని నిస్వార్థ పరుడు, ధైర్య వంతుడు,అన్న అంటే ఆపదలో ఆదుకునే దోమల మల్లేష్ అన్న ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో నీ పాత్ర ఎనలేనిది. నీ మరణం సబ్బండ కులాలకు తీరని లోటు, నీ ధైర్యమే మాదిగ జాతికి వెన్ను ముక్క లాంటిది. మాదిగ జాతి నీ త్యాగం చూసి గర్విస్తుంది. అలుపెరుగనిమాదిగ దండోరా ఉద్యమ నేత నీకు లేదు మరణం వేగు చుక్కవై వెలుగాలని జాతి ఆకాంక్షిస్తుంది. జోహార్ సద్దాం దోమల మల్లేష్ మాదిగ జోహార్ జోహార్ మీజిల్లా వెంకటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్. రాష్ట్ర అధ్యక్షులు మాదిగ రిజర్వేషన్ పోరాటసంఘం

# హత్య ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు మద్దతుకు నిరసనగా

**• హరీష్ రావు,దాస్యం వినయ్ భాస్కర్ దిష్టిబొమ్మలను దహనం**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** 4వ డివిజన్ అధ్యక్షులు బాషాబోయిన శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...హత్య ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను కలిసి వారికి మద్దతు ఇస్తున్నట్లుగా మాజీ మంత్రి హరీష్ రావు వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని ప్రజా ప్రతినిధిగా ఉండి చట్టాన్ని గౌరవించాల్సింది పోయి,నేరారోపణలు ఉన్న వారికి ధైర్యం చెప్పినట్టుగా కనిపించడం చాలా దురదృష్టకరం అన్నారు. హత్య ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను కలిసి వారికి మద్దతు ఇస్తున్నట్టుగా మాజీ మంత్రి హరీష్ రావు,దాస్యం వినయ్ భాస్కర్ వ్యవహరించడం చాలా బాధాకరం. ఒక ప్రజా ప్రతినిధి బాధిత కుటుంబానికి సంఘీభావం తెలపాల్సింది పోయి, నేర ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను కలవడం వల్ల వారు హత్యారోపణలు ఉన్న వ్యక్తులకు మద్దతు ఇస్తున్నట్టుగా భావన కలుగుతోంది. అలాంటి సమయంలో ముందుగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం బాధ్యత కానీ దానికి విరుద్ధంగా వ్యవహరించడం ప్రజల్లో తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ హరీష్ రావు,దాస్యం వినయ్ భాస్కర్ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసనను తెలియజేశారు. నేరాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ఉండకూడదు. చట్టం ముందు అందరూ సమానమే. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది అని స్పష్టం చేశారు.

# ప్రజాపక్షంలో ఉంటూ ప్రజా నాయకుడిగా పేరు గణించిన నాయకుడు బానోత్ పద్మ సీతారాం నాయక్....



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24:** 16 వ వార్డులో మరో సారి ప్రజాభిమానాన్ని పొంది ఘన విజయాన్ని సొంతం చేసుకున్న బానోత్ పద్మ సీతారాం నాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన చేగువేరా నగర్ కాలనీవాసులు... తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వరుసగా మరోసారి విజయాన్ని కైవసం చేసుకొని 16వ వార్డులో ప్రజల నోట్లో నాలుకగా ప్రజలకు సమస్య అంటే సమాధానంగా నిలబడి ప్రజా క్షేత్రంలో వరుస గెలుపు ఉన్న ఎక్కడ కూడా రవ్వంత అహంకారం కనపర్చని పేదల నాయకుడు అందుకు నిదర్శనమే 16వ వార్డులో జూవీ జెండా ఎగరేసి మరో సారి కౌన్సిలర్ గా ఎన్నికైన బానోత్ పద్మ సీతారాం నాయక్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియపరిచిన చేగువేరా నగర్ కాలనీవాసులు శాఖ కార్యదర్శి భూక్యా రాజేష్, సురేష్,ఆనంద్,రవి,లింగ,వెంకటేష్, రమేష్,రఘు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలనలో యూరియా కొరత



**తొలి అక్షరం :వలిగొండ, ఫిబ్రవరి 24:** ఈరోజు వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి యూరియా యాప్ ను రద్దుచేసి రైతులందరికీ యూరియా తక్షణమే అందజేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, తుమ్మల వెంక రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జానీ అప్రోచ్, మండలంలో వివిధ నాయకులు మాజీ సర్పంచులు, రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.

# కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో రెండు నెలల పసికందును చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**• బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సెంటర్లో ధర్నాలో**



**తొలి అక్షరం :వలిగొండ, ఫిబ్రవరి, 24:** బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ MP టైగర్ ఆర్.కృష్ణన్న,, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ టైగర్ ర్యాగ అరుణ్ అన్న బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు బీసీ సంఘం నాయకులకు పోలీసుల మధ్య వాగ్వాదం పోలీసులను అడ్డుపెట్టుకొని ఎన్నాళు ప్రభుత్వాన్ని కాపాడుకోలేరు కేసులతో ఉద్యమాలనా ఆపలేరు బీసీలపై దాడులను అరికట్టాలని బీసీ రక్షణ చట్టం తేవాలని ప్రభుత్వానికి గట్టి వార్నింగ్ ఇచ్చిన టైగర్ ఆర్ కృష్ణన్న టైగర్ ర్యాగ అరుణ్ అన్న. బీసీ స్టూడెంట్ ఆర్గనైజర్ మోదీ రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు ఒత్తిడి కాదు, విజయానికి దారి చూపే మెట్లు: సురేష్ నాయక్



**తొలి అక్షరం/కొడకండ్ల ఫిబ్రవరి 24 :** ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ చేశారు మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్. మీరు చేసిన కష్టానికి ఇప్పుడు ఫలితాలు పొందే సమయం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో, ఏకాగ్రతతో ప్రతి విషయాన్ని ఉత్తమంగా రాయండి. పరీక్షలు ఒత్తిడి కాదు, విజయానికి దారి చూపే మెట్లు మాత్రమే. మీపై మీకు నమ్మకం ఉంచండి. మీ తల్లి తండ్రులకు ,మీ గురువులకు మంచి గౌరవం మీ యొక్క మార్కుల మీద ఆధారపడి పడి ఉంటుంది. తెలం గాణకి గర్వకారణంగా నిలవాలని ఆశిస్తున్నాను. అని తెలియచేశారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

**● శాసన సభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24:** గిరిజనుల ఆరాధ దైవం సంత్ సేవాలాల్ మహారాజని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ అన్నారు. సంత్ సేవాలాల్ 287వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అనంతరం సంత్ సేవాలాల్ గుడి వరకు గిరిజనుల వేషధారణలో మహిళలు నృత్యాలు చేస్తూ మేళాచాలలతో, డప్పు వైద్యులతో, డీజే తో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్ల బండిలో యాత్ర సాగింది. గిరిజన సోదరులు పంచ కట్టుతో తలపాకలు, మెడలలో అద్దాలు, గవ్వలతో సిద్ధం చేసిన కండువాలు ధరించి ముందుకు సాగారు. అనంతరం సేవాలాల్ గుడి వరకు సాగిన యాత్ర సేవలాల్ మహారాజ్ కు మొక్కలు చెల్లించారు. అనంతరం మహబూబాబాద్ పురపాలక సంఘ చైర్పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రత్యేకంగా అతిథిగా విచ్చేసిన శాస సభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో ఆదివాసీల గిరిజన సమ్మక్క సారక్క జాతర ఏ విధంగానైతే జరుపుకుంటామొ అదే తరహాలో శ్రీ సంతు సేవలల్ మహారాజ్ జయంతిని కూడా అంగరంగ వైభవంగా ఒక మహా జాతర లాగా నిర్వహిస్తామన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవం అతను హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు సేవాలాల్ మహారాజ్ ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారు. సంత్ సేవాలాల్ మహరాజ్‌గారు, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసు డయ్యారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు. సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి అవునత్యం పెంపొందుతుందన్నారు. అదేవిధంగా అనంతారంలో ఉన్నటువంటి ఈ యొక్క సంతు సేవాలాల్ మహారాజ్ గుడిని అతి త్వరలో ఈ యొక్క గుడి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. దీనిని గిరిజనుల అందరికీ అంకితం చేస్తానన్నారు. బంజారాలందరూ ఐక్యమత్తంగా ఉండాలని ప్రతి ఒక్క తల్లి బంజారా బిడ్డకు ఈ మన యొక్క జాతిఖ్యాతిని వారికి వివరించాలని కోరారు. మన బంజారా జాతిలో ఎంతోమంది ఒక మంచి స్థాయిలో ఉన్నారని వైఖ్యానించారు. పురపాలక సంఘ వైస్ చైర్మన్ సోమయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జి .దేశీ రామ్ నాయక్, ఉత్సవాల ప్రత్యేక అధికారి జి.మరియన్న, తాశీల్దార్లు , ఎంపీడీవోలు మహబూబాబాద్ నియోజకవర్గంలోని, బంజారా సోదరులు, మహిళా మణులు, గిరిజన నాయకులు, అదేవిధంగా ప్రభుత్వ సంబంధిత ఆయా శాఖల అధికారులు, నాయకులు , పట్టణ అధ్యక్షులు పట్టణ కౌన్సిలర్లు నియోజకవర్గ సర్పంచులు ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# కుల దురహంకార రాక్షసత్వానికి బలి అయిన బేబీ మౌనికకు న్యాయం చేయాలి

**● నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించాలి**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో జరిగిన నవజాత శిశువు బేబీ మౌనిక మృతి ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ,నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎ ఐ ఎస్ ఎఫ్) డిమాండ్ చేసింది.ఈ ఘటనకు నిరసనగా ఏఐఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి బొజ్జ జ్యోతి ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఫస్ట్ గేట్ ముందు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి ప్రణీత్ గౌడు,జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్ మాట్లాడుతూ..నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఈ ఘటన కేవలం ఒక కుటుంబానికి జరిగిన విషాదం మాత్రమే కాకుండా సమాజంలో ఇంకా కొనసాగుతున్న కుల వివక్షకు ప్రతిబింబమని అన్నారు.రెండు నెలల పసిపాప కూడా కుల దురహంకారానికి బలి కావడం అత్యంత దారుణమని పేర్కొన్నారు.నిందితులైన ఎనిమిది మందిని వెంటనే అరెస్ట్ చేసి కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాలని,బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనకు రాజకీయ రక్షణ కల్పించే ప్రయత్నాలు ఉంటే వాటిని తీవ్రంగా ఖండిస్తామని హెచ్చరించారు.గ్రామ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నేత తుకారాం రెడ్డి సమక్షంలోనే దాడి జరిగిందన్న ఆరోపణలను సమగ్రంగా విచారించాలని కోరారు.బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం ఆందోళనకరమని తెలిపారు.నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే ఎ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.జిల్లా కేంద్రాల వద్ద ధర్నాలు,రాస్తారోకోలు,చలో కలెక్టరేట్ వంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.బేబీ మౌనికకు పూర్తి న్యాయం జరిగే వరకు దోషులకు శిక్ష పడే వరకు ఎ ఐ ఎస్ ఎఫ్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.న్యాయం సాధించేవరకు ఉద్యమం కొనసాగుతుందని,కుల హింసకు వ్యతిరేకంగా విద్యార్థి శక్తి పోరాటం చేస్తుందని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్,జిల్లా సాయ కార్యదర్శి లావణ్య,యూనివర్సిటీ నాయకులు శ్రావ్య,సునీత,నవ్య,అనుశ్రీ,రాజు,విశాల్,అఫ్జల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 2నెలల పసి పాప ప్రాణాలు తీసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహం ముందు పి.డి.ఎస్.యు.నిరసన**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో కుల అహంకార దాడికి పాల్పడి 2 నెలల పసి పాప ను కాలుతో తన్ని ప్రాణాలు తీసిన నిందితులందరిని వెంటనే అరెస్ట్ చేసి,కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యు. వరంగల్-హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం ముందు ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు,జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి అజయ్ లు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఆరు రోజుల క్రితం టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించారనే కారణం తో చాకలి కులస్తులు ఐన గణేష్,చంద్రకళ,మౌనిక ల పై అదే గ్రామానికి చెందిన సర్పంచ్ తుకారాం రెడ్డి,సతీష్




రెడ్డి,శ్రీనివాసరెడ్డి,మధు రెడ్డి లతో పాటు ఇంకొందరు రెడ్డి కులస్తులు కలిసి...రాయలేని భాష తో బూతులు తిడుతూ...దురహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై భౌతిక దాడికి పాల్పడి,రెండు నెలల పసిబిడ్డని కాలు తో తన్ని చంపారు.ఈ అగ్రకుల దురహంకార సంఘటనను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యు) తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.అంతే కాకుండా నిందితులందరిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అలాగే నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ,కలెక్టర్ వెంటనే బాధితులకు భద్రత కల్పించి,వారికి తగు నష్టపరిహారం చెల్లించడమే కాకుండా వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందేలాగా చూడాలని కోరారు.ఈసంఘటన ముఖ్యమంత్రి జిల్లాలో జరిగి వారం రోజులైనా నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడమే కాక తిరిగి బాధిత కుటుంబం పై అక్రమంగా కేసులు పెట్టి,అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తున్న పోలీసు వ్యవస్థ చర్యలు దుర్మార్గమైనవని ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధ్యత రహితంగా వ్యవహరించిన స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వహిస్తున్న సంబంధిత పోలీసు అధికారలను తక్షణమే విధుల నుంచి తొలగించాలని, వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని నిందితులకు కఠినశిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా సహాయ కార్యదర్శి వంశీ,జిల్లా నాయకులు చరణ్,వివేక్, శివ,ధనూష్,అరవింద్,ఆధిత్య పాల్గొన్నారు.

# ములుగు జిల్లా గవర్నమెంట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**తొలి అక్షరం/ములుగు, ఫిబ్రవరి 24:** ములుగు గవర్నమెంట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ (MGMLTA) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు సోమవారం ములుగు డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోటే శ్రీనివాస్ వర్మ, జనరల్ సెక్రటరీ చిడెం చంద్రశేఖర్, ముఖ్య సలహాదారు కోరెం శ్రీనివాస్, కోశాధికారి గొంది నవీన్, ఉపాధ్యక్షుడు బోదేబోయన గురుదేవ్, అసిస్టెంట్ ప్రెసిడెంట్లు బిజ్జ శిల్ప, ఇర్పా రజనీకాంత్, కార్యాలయ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ రావు, ఇన్‌చార్జ్ ఏఎంఓ జినుకల దుర్గారావు, సీనియర్ అసిస్టెంట్ గణేష్, ఎడ్ల కిరణ్తో పాటు కార్యవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావును శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, జిల్లా ప్రజారోగ్య వ్యవస్థలో ల్యాబ్ టెక్నీషియన్ల సేవలు అత్యంత కీలకమైనవని తెలిపారు. వివిధ వైద్య నమూనాల పరీక్షల ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి, రోగులకు సరైన చికిత్స అందించడంలో వారి పాత్ర అమూల్యమని ప్రశంసించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిబద్ధతతో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల సేవలను అభినందించారు.అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజారోగ్య సేవల పట్ల మరింత బాధ్యతతో పనిచేస్తామని, సాంకేతిక ఆధునీకరణ, సిబ్బంది శిక్షణ, నాణ్యమైన సేవల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

# అమ్మ వంటింటి సంప్రదాయ పద్ధతులు ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్‌కు మార్గం“







**● కాకతీయ డిగ్రీ కళాశాల మైక్రో బయాలజీ విద్యార్థుల జిజ్ఞాస పరిశోధన**

**తొలి అక్షరం/హనుమకొండ: ఫిబ్రవరి 24 :** మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో “అమ్మ వంటింటి సంప్రదాయ పద్ధతులు ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్‌కు మార్గం” అనే అంశంపై క్షేత్ర పరిశోధన ను మైక్రో బయాలజీ విద్యార్థులచే ఫిబ్రవరి 19వ తారీఖు రోజున విభాగాధిపతి డా. పి. పల్లవి గారి పర్యవేక్షణలో జరిగింది.ఈ సందర్భంగా జిజ్ఞాస ప్రాజెక్టులో పాల్గొని మైక్రోబయాలజీ విద్యార్థులు, అన్ని వయసుల వారి ఆహారపు అలవాట్లను, జీర్ణాశయ సంబంధ వ్యాధులు, బయటి ఆహారపు అలవాట్లు వివిధ అంశాలపై కేడిసి కళాశాల మరియు సమీపంలోని కళాశాలలు, పాఠశాల విద్యార్థులపై పరిశీలన చేయడం జరిగింది. ముఖ్యంగా సంప్రదాయ ఆహారాలు, ఫెర్మెంటెడ్ (పులియబెట్టిన) ఆహార పదార్థాలు, ఇంటి వంటకాల ప్రాముఖ్యత మరియు వాటి వల్ల గట్ మైక్రోబయోమ్‌పై కలిగే ప్రభావం గురించి అధ్యయనం చేశారు.డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రో బయాలజీ ఆధ్వర్యంలో బట్టర్ మిల్క్ పంపిణీ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 23వ తారీకున నిర్వహించడం జరిగింది.విద్యార్థులు సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి, ఆధునిక ఫాస్ట్ ఫుడ్ అలవాట్లతో పోల్చి సంప్రదాయ ఆహారపు అలవాట్ల ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా పెరుగు, దోశ పిండి, ఇడ్లీ వంటి పులియబెట్టిన ఆహారాలు జీర్ణాశయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వారు పేర్కొన్నారు.ఈ పరిశోధన కార్యక్రమం “జిజ్ఞాస స్టూడెంట్ రీసెర్చ్ ప్రాజెక్ట్”లో భాగంగా ప్రతి సంవత్సరం హైదరాబాద్‌లోని కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడం మరియు సమాజానికి ఉపయోగపడే అంశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.ఈ పరిశోధన పరిశోధన కార్యక్రమాన్ని విభాగదుపతి డాక్టర్ బి పల్లవి అధ్యాపకులు డాక్టర్ కే రాజలక్ష్మి, డాక్టర్ పి జ్యోతి, ఎం ప్రత్యూష మరియు విద్యార్థులు పి.హర్షిని, బి శ్రీవిద్య ,జి సాయికృష్ణ ,కే పూజిత ,డి అమూల్య ,జి బన్నీ కార్తీక్ .సర్వేలో పాల్గొన్న అధ్యాపకులను మరియు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి . శ్రీనివాస్ మరియు అధ్యాపక బృందం అభినందించి, విద్యార్థులు భవిష్యత్తులో ఇలాంటి పరిశోధనాత్మక కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని సూచించారు.

# సమాజ సేవలో ప్రతిభకు ‘గోల్డెన్ సింహం‘ పురస్కారం

**● సేవకురాలు డాక్టర్ దున్న ప్రసన్నకు ఘన సన్మానం**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి24:** సామాజిక, కళా రంగాల్లో విశేష కృషి చేస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా, సంఘ సేవకురాలు డాక్టర్ దున్న ప్రసన్న కి ‘గోల్డెన్ సింహం అవార్డు-2026‘ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాలాచారి మాట్లాడుతూ.... ప్రసన్న సామాజిక గాన కళా సేవల్లో అందిస్తున్న కృషి మరువలేనిదని కొనియాడారు. అనంతరం సమాజంలో ఉన్న ప్రతిభావంతులను, కళాకారులను గుర్తించి ఇలాంటి పురస్కారాలతో ప్రోత్సహిస్తున్న సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఆలూరి విల్సన్ ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు మాణిక్, సీనియర్ కవి మరియు వ్యాఖ్యత రామకృష్ణ చంద్రమౌళి, సంఘ సేవకులు రాజు, రామయ్య, కటకం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న అతిథులు డాక్టర్ దున్న ప్రసన్న ని ఘనంగా సత్కరించి, వారి సేవలు మరిన్ని రంగాలకు విస్తరించాలని ఆకాంక్షించారు.

# లక్నో సూపర్ జెయింట్స్



## - కొత్త లోగో..జెర్సీ విడుదల

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24:**ఐపీఎల్‌లో ప్రతిసారి గట్టి పోటీనిచ్చే లక్నో సూపర్ జెయింట్స్ వచ్చే సీజన్‌కు పక్కాగా సిద్ధమవుతోంది. ఇప్పటికే కోచింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకున్న లక్నో.. ఇకపై కొత్త లోగోతో మైదానంలోకి దిగనుంది. లావెండర్ రంగులో లక్నో పట్టణం చరిత్రను ప్రతిబింబించేలా గరుగ్మంతుడు, కిరీటం, ఏనుగు బొమ్మతో రూపొందించిన లోగో ప్రత్యేక ఆకర్షణగా మారింది. లక్నో ఫ్రాంచైజీ కొత్త లోగో ఉత్తరప్రదేశ్.. లక్నో పట్టణ విశిష్టతను, స్ఫూర్తిగాథను చాటేలా సరికొత్తగా.. అభిమానులకు అమితంగా నచ్చేలా రూపొందించారు. తాజా లోగోలో శక్తివంతమైన గరుడు, కిరీటం, ఏనుగు బొమ్మలు ఉన్నాయి. గరుడ (గరుత్మంతుడు) చిహ్నం ధైర్యానికి ప్రతీక. సవాళ్లను స్వీకరించడం.. వెనక్కి తిరిగి చూడకపోవడం, ఉన్నత శిఖరాలకు చేరడాన్ని సూచిస్తుంది. లక్నో జట్టు అనుసరించే భయమన్నది ఎరుగని క్రికెట్‌ను, సమిష్టిగా ఆడితే అసాధ్యమైన లక్ష్యమంటూ ఉండదని చాటుతుంది. కిరీటం విషయానికొస్తే దర్పం, బాధ్యతకు ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి లక్షలాదిమంది ఆశల్ని లక్నో జట్టు మోస్తుంది. లక్నో జెర్సీ ధరించడం ఎంతో గర్వకారణం. ప్రతిరోజు ఈ గౌరవాన్ని పొందాలని కిరీటం సూచిస్తుంది. కొత్త లోగుకు ఏనుగు బొమ్మ గుండెతో సమానం. బలం, తెలివి, ఓపిక, ఐక్యత.. ఈ లక్షణాలకు ప్రతిరూపమే ఏనుగు. ఫలితంతో సంబంధం లేకుండా సీజన్ సీజన్‌కు అభిమానుల నుంచి లభిస్తున్న నిరంతర మద్దతు, వారు చూపించే కృతజ్ఞతా భావానికి బొమ్మ ప్రతీక. క్లుప్తంగా చెప్పాలంటే లక్నో వీధులకు సబంధించిన లోగో ఇది. ఇంట్లో ఉండి క్రికెట్ మ్యాచ్‌లు చూసే కుటుంబాలు, ఏదో ఒకరోజు లక్నో జెర్సీ వేసుకోవాలని ఆశపడే యువతకు ఇది ప్రతిబింబం. కొత్త లోగో.. ఈ ప్రాంత చరిత్ర, గౌరవం, ఐకత్య సందేశాన్ని చాటుతుంది. ర్‌పీఎస్‌జీ గ్రూప్ ఛైర్మన్, లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా తమ కొత్త లోగోపై ఏమన్నారంటే.. 'ఈ కొత్త లోగో మా ఫ్రాంచైజీ భావోద్వేగానికి సంబంధించినది. మొదటి రోజు నుంచి ఉత్తరప్రదేశ్, లక్నో ప్రజలు లక్నో సూపర్ జెయింట్స్‌కు తమ హృదయాల్లో స్థానమిచ్చారు. అభిమానుల నమ్మకం, ప్రేమకు కృతజ్ఞతగా ఈ సింబల్‌ను రూపొందించాం. ఉన్నత స్థానానికి చేరాలనే మా కలకు గరుడ ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి గర్వపడే ప్రదర్శన చేయాలని కిరీటం సూచిస్తుంది. లక్నో ప్రాంత వైవిధ్యం, ద్రుఢత్వానికి ఏనుగు సంకేతం. ఈ లోగోను మార్పుకోసమే తీసుకురాలేదు. ఇదొక ప్రామిస్. లక్నో సిటీని, ఇక్కడి మూలాలను మేము ఎంతగా గౌరవిస్తామో ఈ లోగో చెప్పకనే చెబుతుంది. ప్రతి పరుగు, వికెట్, మైదానంలోని ప్రతి క్షణం.. అభిమానుల ఎమోషన్స్‌ను చూపిస్తాయి. ఈ కొత్త లోగో ఇకపై లక్నో జట్టు జెర్సీపై, కిట్లపై, డిజిటల్ ఎ÷-లాట్‌ఫామ్స్‌లోనూ కనిపించనుంది. మా ఫ్రాంచైజీ అధికారిక ప్రచార సంస్థలు.. కొత్త లోగోతో కొనసాగుతాయి' అని సంజీవ్ వెల్లడించారు.



## సూపర్ 8 తొలిపోరులో శ్రీలంక చిత్తు

### ఇప్పుడు పాక్‌ను అదే తరహాలో ఓడించిన ఇంగ్లాడ్

### హ్యారీ బ్రూక్ అద్వితీయ సెంచరీతో గెలుపు

**కొలంబో,ఫిబ్రవరి24:** సూపర్ 8 తొలిపోరులో శ్రీలంకను చిత్తు చేసిన ఇంగ్లండ్ రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్ పని పట్టింది. పల్లెకెలె స్టేడియంలో హ్యారీ బ్రూక్(100) చిరస్మరణీయ శతకంతో పాక్ బౌలర్లపై విరుచుకపడ్డాడు. ఛేదనలో 54కే నాలుగు వికెట్లు పడినా వెరవని బ్రూక్.. అటాకింగ్ గేమ్‌తో.. కీలక భాగస్వామ్యాలతో లక్ష్యాన్ని కరిగించాడు. విజయానికి పది పరుగుల దూరంలో అతడు ఔటైనా విల్ జాక్స్(28) లాంఛనం పూర్తి చేశాడు. గ్రూప్ బీ నాకౌట్ దశలో రెండు వరుస విజయాలతో ఇంగ్లండ్ సెమీస్‌కు దూసుకెళ్లగా.. పాక్ ఆశలు ఆవిరయ్యాయి. మాజీ ఛాంపియన్ ఇంగ్లండ్ నాకౌట్ దశలో చెలరేగి ఆడుతోంది. ఆతిథ్య శ్రీలంకను 51 పరుగులు తేడాతో ఓడించిన.. హ్యారీ బ్రూక్ సేన పాకిస్థాన్‌పైనా ప్రతాపం చూపింది. 165 పరుగుల ఛేదనలో 54కే నాలుగు వికెట్లు పడినా.. బ్రూక్ క్రీజునంటుకొని చిరస్మరణీయ శతకంతో మ్యాచ్‌ను ఇంగ్లండ్ వైపు తిప్పాడు. సామ్ కరన్(16), విల్ జాక్స్(28)తో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి.. మ్యాచ్‌ను పాక్ నుంచి లాగేసుకున్నాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ ఫిల్ సాల్ట్(0)ను అఫ్రిది గో÷-డలెన్ డక్‌గా ఔట్ చేసి షాకిచ్చాడు. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న జోస్ బట్లర్(2)ను, జాకబ్ బెథెల్(8)ను ఔట్ చేసిన అఫ్రిది టాపార్డర్‌ను కూల్చి ఇంగ్లండ్‌ను ఒత్తిడిలో పడేశాడు. 35కే మూడు వికెట్లు పడిన వేళ.. హ్యారీ బ్రూక్ (100) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో పాక్ బౌలర్లపై పైచేయి సాధించాడు. బ్యాంటన్ విఫలమైనా.. దూకుడుగా ఆడిన అతడు 28 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. సామ్ కరన్(16) జతగా కీలక భాగస్వామ్యం నెలకొప్పాడు. ఐదో వికెట్‌కు 28 బంతుల్లో 45 పరుగులు జోడించిన ద్వయాన్ని తారిక్ విడదీశాడు.

## అమ్మాయిల పొట్టిపోరు షెడ్యూల్ విడుదల.. గ్రూప్-1లోనే దాయాదులు

దుబాయ్: ప్రస్తుతం భారత్, శ్రీలంకలో జరుగుతున్న పురుషుల ఐసీసీ టీ20 ప్రపంచకప్ ముగిసిన కొద్దినెలలకే అమ్మాయిల పొట్టి పోరు అభిమానులను అలరించేందుకు సిద్ధమైంది. ఇంగ్లండ్ ఆతిథ్యమివ్వనున్న ఈ టోర్నీని జూన్ 12 నుంచి జులై 05 దాకా నిర్వహించనుండగా ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. పదో ఎడిషన్‌గా జరుగబోయే ఈ మెగా టోర్నీలో మునుపెన్నడూ లేని విధంగా ఈసారి 12 జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించగా భారత్.. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, దాయాది పాకిస్థాన్‌తో కలిసి గ్రూప్-1లో ఉంది. గ్రూప్-2లో వెస్టిండీస్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్ ఉన్నాయి. జూన్ 12 నుంచి 28 దాకా లీగ్ మ్యాచ్‌లు జరుగనుండగా జూన్ 30, జులై 2న 'ది ఓవల్'లో సెమీస్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. జులై 5న ప్రతిష్టాత్మక లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ ఫైనల్‌కు ఆతిథ్యమివ్వనుంది. జూన్ 14న భారత జట్టు.. పాకిస్థాన్‌తో ఆడబోయే మ్యాచ్‌తో టోర్నీని ఆరంభించనున్నది.



## తుది జట్టులోకి అక్షర్!.. కుటుంబ కారణాలతో ఇంటికి రింకూ

**చెన్నై:** టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నది. దక్షిణాఫ్రికా చేతిలో భారీ ఓటమి తర్వాత సెమీఫైనల్ బెర్తు అవకాశాలను కఠినంగా మారడంతో మిగిలిన రెండు మ్యాచ్‌లు టీమ్‌ఇండియాకు కీలకంగా మారాయి. జింబాబ్వేతో పోరు కోసం మంగళవారం భారత క్రికెటర్లు నెట్స్‌లో చెమటోడ్చారు.సఫారీలతో పోరులో తుది జట్టు కూర్పుపై తీవ్ర విమర్శలు రావడంతో మేనేజ్‌మెంట్ దిద్దుబాటు చర్యలకు దిగింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో వైస్ కెప్టెన్ అక్షర్‌పటేల్ దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తున్నది. నెట్ సెషన్‌లో చాలాసేపు బౌలింగ్ చేయడం దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నది.మరోవైపు కుటుంబ కారణాల రీత్యా రింకూసింగ్ ఉన్నఫళంగా ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. తన తండ్రి కాన్‌చంద్‌సింగ్ ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో దవాఖానలో చేర్పించినట్లు జట్టు వర్గాలు పేర్కొన్నాయి. దీంతో జింబాబ్వే పోరుకు రింకూ అందుబాటులో ఉండేది అనుమానంగా మారింది. రింకూ స్థానంలో శాంసన్‌ను తీసుకుంటారా లేక కుల్దీప్‌యాదవ్‌కు బెర్తు దక్కుతుందా అన్నది తేలాల్సి ఉంది.

## ● ఇన్‌ఫ్లూయర్స్‌పై విమర్శల దాడి

# డేవిడ్ మిల్లర్‌తో రీల్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24:**సూపర్ 8 తొలి మ్యాచ్‌లో భారత జట్టు దారుణ ఓటమిని అభిమానులను జీర్ణించుకోలేకపోతున్నారు. సెమీస్ అవకాశాల్ని సంక్లిష్టం చేసిన పరాజయంపై మండిపడుతున్న ఫ్యాన్స్.. ఓ ఇన్‌ఫ్లూయెన్సర్‌ను బెదిరింపులకు గురి చేశారు. ఇంతకూ ఆమెను ఎందుకు టార్గెట్ చేశారో తెలుసా.. అహ్మదాబాద్‌లో టీమిండియా ఓటమిలో కీలకమైన డేవిడ్ మిల్లర్ తో రీల్ చేసింది తను. ఇంకేముంది.. కొందరు అమెను ట్రోల్ చేస్తూ.. బెదిరింపులకు దిగారు. అత్యాచారం చేస్తామని, బొండంలా ఉన్నావని.. ఇలా బాడీషేమింగ్‌తో బాధ పెట్టారు. ఇవన్నీ భరించలేక తను ఈ రీల్‌ను తొలగించింది. అహ్మదాబాద్‌లో ఫిబ్రవరి 21న భారత్, దక్షిణాఫ్రికా తలపడగా.. ఆల్‌రౌండ్ షోతో సఫారీ టీమ్ 76 పరుగుల తేడాతో గెలుపొందింది. సమిష్టి వైఫల్యంతో ఓడిన టీమిండియా అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. అసలే ఓటమిని తట్టుకోలేని ఫ్యాన్స్‌కు ప్రొటీస్ హిట్టర్ డేవిడ్ మిల్లర్‌తో ఇన్‌ఫ్లూయెన్సర్, ఆర్జే ప్రిన్సీ పారీక్ (ఖీఏ ఖసతినిఞా ఖజీసతీఠ) చేసిన రీల్ కనిపించింది. క్యాచ్ అనంతరం మిల్లర్‌తో మైదానంలో చేసిన రీల్‌ను సోషల్ మీడియలో పోస్ట్ చేసిన ప్రిన్సీ.. 'మిల్లర్ అద్భుతమైన బ్యాటర్ కదా.. మిల్లర్ మనమిద్దరం స్నేహితులం అనుకుంటున్నా' అని క్యాప్షన్ పెట్టింది. ఆ రీల్ చూసిన కొందరు ఆమెను ట్రోల్ చేశారు. బొద్దుగా ఉన్న ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ కామెంట్లు పెట్టారు. అత్యాచారం చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు మరికొందరు నెటిజన్లు. తనను లక్ష్యంగా చేసుకొని వస్తున్న ట్రోల్స్‌ను తట్టుకోలేక ఫేస్‌బుక్ నుంచి మిల్లర్ రీల్‌ను తొలగించింది. ఈ విషయాన్ని మంగళవారం ఇన్‌స్టా వేదికగా ఆమె వెల్లడించింది. గతంలో భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాతోనూ ప్రిన్సీ రీల్ చేసి వైరలైంది. 'డేవిడ్ మిల్లర్‌తో తీసిన రీల్ వీడియోను ఫేస్‌బుక్ నుంచి తొలగించాను.




## తప్పు జరిగింది.. ఇప్పటికీ పశ్చాత్తాప పడుతానన్న బక్నర్



న్యూఢిల్లీ: భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ వివాదాస్పద ఔట్‌పై వెస్టిండీస్ వెటరన్ అంపైర్ స్టీవ్ బక్నర్ ఇన్నాళ్లకు స్పందించాడు. సరిగ్గా 22 ఏండ్ల క్రితం 2003-04లో గబ్బా వేదికగా ఆస్ట్రేలియాతో సిరీస్ సందర్భంగా గిలెస్పీ బౌలింగ్‌లో సచిన్‌ను బక్నర్ ఎల్బీడబ్ల్యూగా ప్రకటించాడు. అప్పట్లోనే తీవ్ర వివాదానికి కారణమైన ఔట్‌పై బక్నర్ తాజాగా తన వివరణ ఇచ్చాడు.వెస్టిండీస్ క్రికెట్ అంపైర్స్ అసోసియేషన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బక్నర్ మాట్లాడుతూ 'ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో సచిన్ ఎల్బీడబ్ల్యూ ఔట్ విషయంలో తప్పు జరిగింది. అది జరిగి ఇన్నేండ్లు అవుతున్నా.. ఇప్పటికీ దాన్ని గురించి మాట్లాడుకుంటున్నారు. అతని ఔట్ ఇవ్వడం అలా జరిగిపోయింది. జీవితంలో తప్పులు జరుగుతుంటాయి. తప్పును నేను ఒప్పుకుంటున్నాను, జీవితం అనేది సాగుతూనే ఉంటుంది.

## జమ్మూ శుభమ్ ఆరంభం.. పందిర్ అజేయ శతకం

**హుబ్లీ:** రంజీ ట్రోఫీలో తొలిసారి ఫైనల్ ఆడుతున్న జమ్మూకశ్మీర్.. కర్ణాటకతో హుబ్లీలో మొదలైన టైటిల్ పోరులో తొలిరోజే శుభారంభం చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆ జట్టు.. శుభమ్ పందిర్ (221 బంతుల్లో 117 నాటౌట్, 12 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ శతకానికి తోడు యావర్ హసన్ (88), అబ్దుల్ సమద్ (67 బంతుల్లో 52 నాటౌట్, 5 ఫోర్లు, 1సిక్స్) రాణించడంతో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 284 రన్స్ చేసింది. 18 పరుగులకే తొలి వికెట్ కోల్పోయిన ఆ జట్టును హసన్, శుభమ్ ఆదుకున్నారు. ఈ ద్వయం రెండో వికెట్‌కు 139 రన్స్ జోడించింది. శతకం దిశగా సాగుతున్న హసన్‌ను ప్రసిద్ధ్ ఔట్ చేయగా కెప్టెన్ పరాస్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. సమద్‌తో కలిసి మూడో వికెట్‌కు శుభమ్ 105 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆ జట్టు భారీ స్కోరుకు బాటలు వేశాడు.





# వారణాసి కోసం జార్జియాకు మహేశ్ బాబు

సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫాంటసీ మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతోంది. కథను కె.వి. విజయేంద్ర ప్రసాద్, ఎస్.ఎస్. కాంచి అందిస్తుండగా, మాటలను దేవ కట్టా రచిస్తున్నారు. సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్నారు. సినిమాలో మహేశ్ బాబు ద్విపాత్రాభినయం చేయనున్నారని సమాచారం. 'రుద్ర'గా శక్తివంతమైన యోధుడిగా, అలాగే పౌరాణిక ఎపిసోడ్‌లో 'రాముడు'గా దర్శనమివ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకినీ' పాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల పరిచయంతోనే సినిమాపై అంచనాలు గరిష్ట స్థాయికి చేరాయి. హైదరాబాద్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసిన యూనిట్, తదుపరి షెడ్యూల్ కోసం జార్జియాకు వెళుతున్నారు . ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఆఫ్రికన్ ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే అడ్వెంచర్ ఎపిసోడ్‌లను విదేశీ లొకేషన్లలో తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. అయితే జార్జియాకి వెళుతున్న మహేష్ బాబుకి భార్య నమ్రత, కూతురు సితార సెండాఫ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఇదిలా ఉంటే గ్రాండ్ యాక్షన్ బ్లాక్స్, భారీ సెట్స్ ఈ షెడ్యూల్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ చిత్రీకరణ ఇప్పటికే పూర్తయిందని రాజమౌళి వెల్లడించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇది పూర్తిస్థాయి సైన్స్ ఫిక్షన్ సినిమా కాదని, ఫాంటసీ మైథలాజికల్ జానర్‌కే చెందినదని రాజమౌళి తెలిపారు. పురాణాల నేపథ్యాన్ని ఆధునిక యాక్షన్ అడ్వెంచర్ శైలిలో మేళవిస్తూ భిన్న కాలప్రవాహాలను కలిపే కథగా 'వారణాసి' రూపుదిద్దుకుంటోందని చెప్పారు. 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా మూవీ విడుదల కానుంది.



# బాలయ్య, పూరి కాంబినేషన్?


టాలీవుడ్‌లో మాస్ ఇమేజ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన నందమూరి బాలకృష్ణ, డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తో మరోసారి చేతులు కలపబోతున్నారనే వార్తలు ఫిలిం నగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుందన్న ప్రచారం ఆసక్తి రేకెత్తిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన పైసా వసూల్ బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాన్ని అందుకున్నప్పటికీ, బాలయ్యను స్టైలిష్ మరియు డిఫరెంట్ అవతార్‌లో చూపించడంలో పూరీ విజయం సాధించారు. ఆ సినిమాతో ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఏర్పడిందని అప్పట్లోనే ఇండస్ట్రీలో టాక్ వినిపించింది. ఇప్పుడు ఆ బాండింగ్ రెండో సినిమాకు దారితీస్తుందా? అన్నది చర్చనీయాంశమైంది.ప్రస్తుతం పూరీ జగన్నాథ్ ఫామ్‌లో లేకపోయినా, ఆయన ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్, పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌పై బాలకృష్ణ నమ్మకం ఉంచినట్లు సమాచారం. సరైన కథతో వస్తే పూరీతో మరోసారి పని చేయడానికి బాలయ్య సిద్ధంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. అఖండ విజయంతో బాలకృష్ణ కెరీర్‌లో కొత్త ఊపు వచ్చింది. యంగ్ డైరెక్టర్లతో కలిసి తన ఇమేజ్‌కు తగ్గ కథలను ఎంచుకోవడం ఆయన విజయాలకు ప్రధాన కారణంగా మారింది. ఇటీవల కాలంలో కథ ఎంపికలో బాలయ్య చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడి పేరు కంటే కథలోని కొత్తదనం, పాత్ర బలానికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని సమాచారం. ఇక పూరీ జగన్నాథ్ విషయానికి వస్తే, ఆయన ప్రస్తుతం విజయ్ సేతుపతితో ఓ కొత్త ప్రాజెక్ట్ తెరకెక్కిస్తున్నారు.

# 'ఆదిత్య 999 మ్యాక్స్'... క్రిష్ దర్శకత్వంలో బాలయ్య వారసుడి ఎంట్రీ?

టాలీవుడ్‌లో గత దశాబ్ద కాలంగా వినిపిస్తున్న అతిపెద్ద ప్రశ్న.. 'నందమూరి మోక్షజ్ఞ ఎంట్రీ ఎప్పుడు?'. ఆ నిరీక్షణకు తెరదించుతూ, నందమూరి బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ తేజ తన సినీ ప్రస్థానాన్ని ఒక సంచలన ప్రాజెక్టుతో ప్రారంభించబోతున్నాడనే వార్త ఫిల్మ్ నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. కేవలం ఒక మామూలు కమర్షియల్ సినిమాతో కాకుండా... లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు సృష్టించిన 'ఆదిత్య 369' మ్యాజిక్‌ను మళ్ళీ వెండితెరపై ఆవిష్కరిస్తూ, 'ఆదిత్య 999 మ్యాక్స్' అనే భారీ ఫ్రాంచైజీలోకి మోక్షజ్ఞ అడుగుపెడుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి దర్శకత్వ బాధ్యతలను క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి చేపట్టబోతున్నట్లు సమాచారం. గతంలో 'గౌతమీపుత్ర శాతకర్ణి' వంటి చారిత్రాత్మక చిత్రంతో బాలయ్యకు మైలురాయి లాంటి విజయాన్ని అందించిన క్రిష్, ఇప్పుడు మోక్షజ్ఞను ఎలా ప్రెజెంట్ చేస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. సైన్స్ ఫిక్షన్ కథాంశానికి మాస్ ఎలిమెంట్స్‌ను జోడించి, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమాను రూపొందించేందుకు పక్కా ప్లాన్ సిద్ధమైనట్లు టాక్. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో సాగే ఈ కథలో విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉండబోతున్నాయని సమాచారం.భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా హై టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. గతంలో బాలయ్య స్వయంగా ఈ కథపై ఆసక్తి చూపించినప్పటికీ, ఇప్పుడు తన వారసుడిని ఈ ప్రాజెక్టు ద్వారా లాంచ్ చేయడం బెటర్ అని ఆయన భావిస్తున్నట్లు సమాచారం.




# కల్కి-2 షూటింగ్‌లో బచ్చన్, కమల్



పాన్ ఇండియా లెవల్లో భారీ విజయాన్ని అందుకున్న 'కల్కి 2898 -2' సీక్వెల్ షూటింగ్ శరవేగంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, విశ్వనటుడు కమల్ హాసన్ సెట్స్‌లో కలుసుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో 'కల్కి 2' షూటింగ్ మొదలైనట్లు తెలుస్తుంది. ఈ షెడ్యూల్‌లో అమితాబ్ బచ్చన్ (అశ్వత్థామ), కమల్ హాసన్ (సుప్రీమ్ యాస్కిన్) మధ్య కీలక సన్నివేశాలను దర్శకుడు నాగ అశ్విన్ చిత్రీకరిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో భారీ విజయాన్ని అందుకున్న 'కల్కి 2898 ఎఆ' సీక్వెల్ షూటింగ్ శరవేగంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, విశ్వనటుడు కమల్ హాసన్ సెట్స్‌లో కలుసుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో 'కల్కి 2' షూటింగ్ మొదలైనట్లు తెలుస్తుండగా.. ఈ షెడ్యూల్‌లో అమితాబ్ బచ్చన్ (అశ్వత్థామ), కమల్ హాసన్ (సుప్రీమ్ యాస్కిన్) మధ్య కీలక సన్నివేశాలను దర్శకుడు నాగ అశ్విన్ చిత్రీకరిస్తున్నారు. అమితాబ్ బచ్చన్ తన బ్లాగ్ ద్వారా ఈ ఫోటోలను షేర్ చేస్తూ.. 'దాదాపు 40 ఏళ్ల తర్వాత మళ్ళీ కమల్ హాసన్‌తో కలిసి పనిచేయడం గొప్ప అనుభూతినిస్తోంది. చివరిసారిగా మేమిద్దరం 1985లో 'గిరఫ్తార్' సినిమాలో కలిసి నటించాం' అని రాసుకొచ్చారు. ఇక అమితాబ్ షేర్ చేసిన ఫోటోలలో ఇద్దరు స్టార్స్ ఆత్మీయంగా కౌగిలించుకోవడం, సరదాగా ముచ్చటించుకోవడం కనిపిస్తోంది. ఇందులో బిగ్ బీ తన అశ్వత్థామ గెటప్‌లో కనిపించబోతున్నాడు.

# జోరు మీదున్న కిరణ్ అబ్బవరం

టాలీవుడ్‌లో సక్సెస్ ఒక్కటి పడితే హీరోల మార్కెట్ విలువ ఎలా పెరుగుతుందో మరోసారి చర్చకు దారితీసింది. యువ హీరో కిరణ్ అబ్బవరం. వరుసగా మంచి విజయాలు అందుకుంటూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఫుల్ క్రేజ్‌ను ఆస్వాదిస్తున్నారని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల వచ్చిన 'క', 'కె ర్యాంప్' సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలు సాధించడంతో కిరణ్ అబ్బవరం మార్కెట్ గణనీయంగా పెరిగిందని సమాచారం. కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే కథలు, అందులో కామెడీ?ఎమోషన్?సెంటిమెంట్ మేళవింపుతో ఆయన ఎంచుకునే స్క్రిప్ట్స్ నిర్మాతలకు నమ్మకం కలిగిస్తున్నాయంటున్నారు. కిరణ్‌తో సినిమా చేస్తే మినిమమ్ గ్యారెంటీ' అన్న భావన కొందరు నిర్మాతల్లో ఏర్పడిందని ఇండస్ట్రీ టాక్. దీంతో ఆయనకు భారీ ఆఫర్లు వస్తున్నాయని ప్రచారం. తాజా సమాచారం ప్రకారం, కిరణ్ అబ్బవరం ప్రస్తుతం ఒక్కో సినిమాకు దాదాపు రూ. 12 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుకుంటున్నారట. ఇటీవల ఓ ప్రముఖ నిర్మాణ సంస్థతో కుదిరిన ఒప్పందంలో కూడా ఇదే స్థాయిలో పారితోషికం తీసుకున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. 'కె ర్యాంప్' తర్వాత కిరణ్ అబ్బవరం మరో రిఫ్రెషింగ్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ప్రస్తుతం ఆయన 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో 'మ్యాడ్' ఫేమ్ శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటిస్తున్నారు.ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తుండగా, సంగీతాన్ని మణిశర్మ అందిస్తున్నారు. కథను 'బేబీ' ఫేమ్ సాయి రాజేష్ అందిస్తున్నారు. నిర్మాత ఘాఐఔతో కలిసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతోంది. చెన్నై నేపథ్యంగా సాగే ఈ లవ్ స్టోరీలో ఫస్ట్ లవ్, రిలేషన్‌షిప్స్‌లోని కొత్త కోణాన్ని చూపించనున్నట్లు విడుదలైన గ్లింప్స్ సూచిస్తోంది. యంగ్ హీరోల్లో కిరణ్ అబ్బవరం, సరైన కథల ఎంపికతో ముందుకెళ్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రెమ్యునరేషన్ పెంపుపై వస్తున్న వార్తలు నిజమైతే, ఇది ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా మారే అవకాశం ఉంది.మొత్తానికి, వరుస విజయాల జోరుతో కిరణ్ అబ్బవరం టాలీవుడ్‌లో తన మార్కెట్ విలువను మరింత స్టాం÷-రగ్ చేసుకుంటున్నాడని చెప్పవచ్చు.







# కేరళ స్టోరీ మూవీపై హైకోర్టు విచారణ

## ముందుగా కోర్టులో చిత్ర ప్రదర్శనకు ఆదేశం

'ది కేరళ స్టోరీ 2' విడుదలకు ముందు కోర్టులో ప్రదర్శించాలని కేరళ హైకోర్టు పేర్కొంది. ఈ సినిమాలో కేరళను తప్పగా చూపించారని ఆరోపణలు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయనే రాష్ట్ర ప్రజల ఆందోళనలను విస్మరించలేమని కోర్టు పేర్కొంది.ఈ సినిమా సెన్సార్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం కేరళ హైకోర్టులో విచారణ జరిగింది. కోర్టులు సాధారణంగా సినిమాలకు సంబంధించి భావవ్యక్తీకరణ స్వేచ్ఛ విషయంలో జోక్యం చేసుకోదు. కానీ.. ఈ సినిమా టైటిల్‌లో కేరళ రాష్ట్రం పేరు ఉపయోగించారని ఈ నేపథ్యంలో దీనిపై విచారణకు అంగీకరించినట్లు పేర్కొంది. ఫిబ్రవరి 25న 'ది కేరళ స్టోరీ 2'ను కోర్టులో ప్రదర్శించాలని ఆ తర్వాతే దీని సెన్సార్ విషయంలో నిర్ణయం తీసుకోగలమని తెలిపింది. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఇటీవల 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా రూపొందింది 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్'. టీజర్, ట్రైలర్లు విడుదలయ్యాక ఈ మూవీ కూడా చర్చనీయాంశంగా మారింది. దీనిపై తాజాగా.. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీనిపై స్పందించారు. ఈ సినిమాపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. దీన్ని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 27న ఈ చిత్రం విడుదల కానుంది.

-----